ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 14.03.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై ఉన్నత స్థాయి కమిటీ తన నివేదికను కొత్త ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమర్పించింది.
2. పీఎం-స్వానిధి పథకం వీధి వ్యాపారులకు ఆయువుపట్టు గా ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
3. పౌరసత్వ సవరణ చట్టం సిఏఏ అనేది పౌరసత్వ హక్కులను కల్పించేందుకు ఉద్దేశించిందని, ఎవరి నుంచి పౌరసత్వాన్ని వెనక్కి తీసుకునేందుకు ఉద్దేశించింది కాదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు.
4. ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుల్లో ఒకరైన నారాయణమూర్తి సతీమణి, ప్రముఖ రచయిత్రి సుధామూర్తి రాజ్యసభ సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేశారు.

**ONE NATION-ONE ELECTION:**

వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై మాజీ రాష్ట్రపతి రామ్ నాధ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ తన నివేదికను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమర్పించింది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ , 15వ ఆర్థిక సంఘం మాజీ ఛైర్మన్ ఎన్‌కే సింగ్ తదితరుల సమక్షంలో నివేదిక సమర్పించారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ పద్ధతి అనేది భావి భారతానికి అత్యంత ముఖ్యమని కేంద్ర న్యాయశాఖ తెలిపింది. ఏకకాల ఎన్నికలకు దారితీసే రెండు దశల విధానాన్ని ఉన్నత స్థాయి కమిటీ సిఫార్సు చేసిందని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**PM SVANIDHI**

పీఎం-స్వానిధి పథకం వీధి వ్యాపారులకు ఆయువుపట్టు గా ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. లక్ష మంది వీధి వ్యాపారులకు పథకం కింద రుణాలు పంపిణీ చేస్తున్న సందర్భంగా ఢిల్లీలో లబ్ధిదారులను ఉద్దేశించి ఈరోజు నరేంద్రమోదీ మాట్లాడుతూ ... కోవిడ్ సమయంలో ప్రజలు వీధి వ్యాపారుల శక్తిని చూశారని అన్నారు. ఈనాటి స్వనిధి మహోత్సవం నిత్యం చుట్టుపక్కల ఉండే వారికే అంకితమైందని , ఎవరు లేకుండా తమ జీవితాలను ఊహించుకోలేరని అన్నారు. సమాజానికి కృషి చేస్తున్న వీధి వ్యాపారులను , రోడ్డు పక్కన దుకాణదారులను ప్రధానమంత్రి అభినందించారు.

NSD

**CAA:**

పౌరసత్వ సవరణ చట్టం సిఏఏ అనేది పౌరసత్వ హక్కులను కల్పించేందుకు ఉద్దేశించిందని, ఎవరి నుంచి పౌరసత్వాన్ని వెనక్కి తీసుకునేందుకు ఉద్దేశించింది కాదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, పాకిస్తాన్ నుంచి వచ్చిన హిందువులు, బౌద్ధులు, జైనులు, సిక్కులు, క్రైస్తవులు, పార్శీ శరణార్థులకు పౌరసత్వ హక్కులను సిఏఏ కల్పిస్తుందని ఒక వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన చెప్పారు. ఈ చట్ట నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరు సమాన హక్కులు పొందుతారని ఆయన అన్నారు. మాములు దేశ ప్రజల లాగానే వారు కూడా పౌరసత్వ జాబితాలో చేరడంతో పాటు పార్లమెంట్, శాసనసభ స్థానాలకు ఎన్నికల్లో పోటీ చేయవచ్చని పేర్కొన్నారు. జాతీయ పౌరుల రిజిష్టర్ ఎన్ఆర్సి కి ఈ చట్టంతో ఎటువంటి సంబంధం లేదన్నారు. ఈ చట్టంలో ఎవరి పౌరహక్కులను వెనక్కి తీసుకునేందుకు నిబంధనలు లేనందున దేశంలోని అల్ప సంఖ్యాక వర్గాలు ఈ విషయమై ఆందోళన చెందవలసిన అవసరం అమిత్ షా లేదన్నారు. పౌరసత్వానికి హక్కు ఉన్న ముస్లింలతో సహా ఆ తరహా ప్రతి ఒక్కరికి ఇంకా అవకాశాలు ఉన్నాయని కేంద్ర హోం మంత్రి తెలిపారు.

**NSD**

**PM TELANGANA:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు తెలంగాణ రాష్ట్రంలో పర్యటించనున్నారు. వచ్చే వారం రోజుల్లో రాష్ట్రంలో ఆయన మూడు చోట్ల సభలు , రోడ్ షోలు నిర్వ హించనున్నారు. రేపు మల్కాజ్ గిరిలో ప్రధానమంత్రి మీర్జాలగూడ నుంచి మల్కాజ్‌గిరి వరకు రోడ్ షో నిర్వహిస్తారని BJP రాష్ట్ర నాయకులు తెలియజేశారు . ఎల్లుండి నాగర్ కర్నూల్ లో బహిరంగసభలో ప్రసంగిస్తారని తెలిపారు. వచ్చే సోమవారం మరో విడత రాష్ట్రంలో పర్యటించి , జగిత్యాలలో జరిగే బ హిరంగ సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు. లోక్ సభ ఎన్నికల షెడ్యూలు వెలువడనున్న నేపథ్యంలో ప్రధానమంత్రి పది రోజుల వ్యవధిలో రెండుసార్లు రాష్ట్రంలో పర్యటిస్తూ ఉండటం ప్రాధాన్యతను సంతరించుకుంది.

NSD

**BHUTAM PM – INDIA**

భూటాన్ ప్రధాని దాషో షెరింగ్ టోబ్‌గే నేటి నుంచి ఐదు రోజుల పాటు భారత్‌లో పర్యటిస్తున్నారు. ఈ ఏడాది జనవరిలో పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన చేపట్టిన తొలి విదేశీ పర్యటన ఇదే. ఈ పర్యటనలో ఆయన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశమై ప్రధానమంత్రి నరేంద్రమోదీతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ సందర్భంగా భూటాన్ ప్రధానమంత్రి ముంబైలో కూడా పర్యటిస్తారు. భూటాన్ విదేశాంగ వ్యవహారాలు , విదేశీ వాణిజ్య మంత్రి , ఇంధనం, సహజ వనరుల మంత్రి , పరిశ్రమలు, వాణిజ్యం, ఉపాధి మంత్రి, భూటాన్ ప్రభుత్వానికి చెందిన సీనియర్ అధికారులు భూటాన్ ప్రధానమంత్రి వెంట ఉంటారు. భారత్ , భూటాన్ దేశాలు అన్ని స్థాయిలలో విశ్వసనీత, సుహృద్ భావం, పరస్పర అవగాహన ఆధారంగా స్నేహపూర్వక సహకారం వంటి ఆదర్శవంతమైన సంబంధాలను కొనసాగిస్తున్నాయని భారత విదేశీ మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

## GOVT.-ADB AGREEMENT

ఈరోజు గుజరాత్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ టెక్-సిటీలో కేంద్ర ప్రభుత్వం , ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ( ADB) 23 మిలియన్ డాలర్ల రుణ ఒప్పందంపై సంతకం చేశాయి. ఈ

ఒప్పందం భారతదేశంలో ఫిన్‌టెక్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఫిన్‌టెక్ విద్యను బలోపేతం చేయడానికి , స్టార్టప్ సక్సెస్ రేట్లను పెంచడానికి , ఫిన్‌టెక్ పరిశోధన , ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ఈ ప్రాజెక్ట్ ఇంటర్నేషనల్ ఫిన్‌టెక్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎఫ్ఐ)ని ఏర్పాటు చేస్తుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. కొత్త, గ్రీన్ టెక్నాలజీలలో ఉపాధి అవకాశాలు , శ్రామిక శక్తి పోటీతత్వం , ఉత్పాదకతను పెంపొందిస్తాయని పేర్కొంది.

NSD

**NHAI - DWARKA EXPRESSWAY**

ద్వారకా ఎక్స్ ప్రెస్‌వే పైన తోపుడు బండ్లను, సైకిళ్లను, త్రిచక్ర వాహనాలను భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ నిషేధించింది. ఢిల్లీ , హర్యానాలను కలుపుతున్న ద్వారకా ఎక్స్ ప్రెస్‌వేను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇటీవల ప్రారంభించారు. హైస్పీడ్ వాహనాలు వెళ్లడం వల్ల నెమ్మదిగా వెళ్లే వాహనాల భద్రతకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్నందున ఈ చర్య తీసుకున్నట్లు రవాణా , రహదారుల మంత్రిత్వ శాఖ తెలిపింది. నిషేధిత వాహనాలు ఎక్స్ ప్రెస్‌వేకి ఇరువైపులా అందించిన సర్వీస్ లేన్‌ను ఉపయోగించవచ్చని మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**OATH:**

ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుల్లో ఒకరైన నారాయణమూర్తి సతీమణి, ప్రముఖ రచయిత్రి సుధామూర్తి రాజ్యసభ సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేశారు. కొత్త ఢిల్లీలో ఈరోజు ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ ఛాంబర్ లో జరిగిన ప్రమాణ స్వీకారానికి ఆమె భర్త కూడా హాజరయ్యారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆమెకు సామాజిక సేవ పట్ల గల అంకితభావం, దాతృత్వం, విద్యారంగంలో ఆమె చేసిన కృషికి గుర్తింపుగా రాజ్యసభ సభ్యత్వానికి నామినేట్ చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. సుధామూర్తి తన ఇంజనీరింగ్ పట్టాను ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ నుంచి పొందగా, తన మాస్టర్స్

డిగ్రీని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ నుంచి పొందారు. సుధామూర్తి టెల్ కో సంస్థలో తన వృత్తి జీవితాన్ని ప్రారంభించారు.

**DESK**

**OTT PLATFORM:**

అభ్యంతరకరమైన, జుగుప్సాకరమైన విషయాలను వేదికలపై ప్రసారం చేస్తున్నందుకు గాను 18 ఓవర్ ది టాప్ (ఓటిటి) ఛానెళ్లపై కేంద్ర సమాచార, ప్రసార శాఖ నిషేధం విధించింది. నిషేధించిన ఛానెళ్లలో డ్రీమ్స్ ఫిల్మ్స్, హంటర్స్, హాట్ షాట్స్ విఐపి, ప్రైమ్ ప్లే, అన్ కట్ అడ్డా వంటి ఛానెళ్లు ఉన్నాయి. వీటితో సంబంధం ఉన్న 19 వెబ్ సైట్లు, 10 యాప్ లు, 57 సామాజిక వేదిక అకౌంట్లను భారతదేశంలో వీక్షించేందుకు వీలు లేకుండా నిషేదించారు. సమాచార, సాంకేతిక పరిజ్ఞాన చట్టం 2000 లోని నిబంధనలకు అనుగుణంగా ఇతర మంత్రిత్వ శాఖలు, ప్రసార మాధ్యమాలలో వినోదం, మహిళలు, పిల్లల హక్కుల రంగాలలోని నిపుణులతో సంప్రదించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు.

**NSD**

## PRADHAN-SKILL TRAINING INTITIATIVES

భారత నైపుణ్య పర్యావరణ వ్యవస్థను పెంపొందించడానికి  , నైపుణ్యాభివృద్ధి, మంత్రిత్వ శాఖ ఈరోజు కొత్త ఢిల్లీలో వ్యూహాత్మక కార్యక్రమాల శ్రేణిని ఆవిష్కరించింది.  ఈ సందర్భంగా ఆహార, ప్రజాపంపిణీ శాఖ ,  కార్మిక శాఖ ,  IIT  మండి, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ జెమ్స్ అండ్ జువెలరీతో సహా వివిధ సంస్థలతో   19 అవగాహన ఒప్పందాలు  కుదుర్చుకున్నారు.  డిజిటల్ యుగం అవసరాలకు అనుగుణంగా నాలుగు అత్యాధునిక కోర్సులను కూడా ప్రారంభించారు. భారతదేశ వృద్ధి ని  ముందుకు తీసుకెళ్లడంలో డిజిటల్   మౌలిక సదుపాయాలు  కీలక పాత్ర పోషిస్తాయని ఈ సందర్భంగా ధర్మేంద్ర ప్రధాన్ చెప్పారు. జనాభాలో అత్యధిక జనాభాకు ఉచిత రేషన్ అందించడంలో ప్రభుత్వం చేస్తున్న కృషిని కూడా ఆయన ప్రస్తావించారు.

NSD

**SB SSP I 14.3.24**

**PM SVANIDHI early**

Prime Minister Narendra Modi today said PM-Swanidhi scheme has proved to be a lifeline for street vendors. Addressing PM SVANidhi beneficiaries in Delhi while distributing loans under the scheme to one lakh street vendors, Mr Modi said people saw the power of street vendors during COVID. He said today's SVANidhi Mahotsav is dedicated to those who are always around and without whom people cannot imagine their lives. He congratulated the street vendors, and roadside shopkeepers for their contributions to society.

<><>Anand/Ph/Suparna/1752 hrs

**SB SSP I 14.3.24**

**GADKARI ROAD**

Road Transport and Highways Minister Nitin Gadkari has sanctioned 972.80 crore rupees for widening roads in Rajasthan. In a social media post, Mr Gadkari said the amount has been sanctioned for widening and strengthening work of 31 major district roads and State Highways. He also said that 384.56 crore rupees have been sanctioned for construction work of seven Road Over Bridge/Road Under Bridge/Flyovers in various districts under Central Road and Infrastructure Fund (CRIF) Setu Bandhan Yojana.

**<><>Suparna/1739 hrs**

**SB SSP I 14.3.24**

**GOVT.-ADB AGREEMENT**

The Central Government and the Asian Development Bank (ADB) have signed a 23 million dollar loan agreement at the Gujarat International Finance Tec-City today. This agreement aims to strengthen the fintech ecosystem in India. The Ministry of Finance in a statement said that the project will establish an International Fintech Institute (IFI) to strengthen fintech education, boost start-up success rates, and drive fintech research and innovation. It said these interventions will enhance employment opportunities, workforce competitiveness, and productivity in new and green technologies. The signatories to the loan agreement for Promoting Research and Innovation through Development of Fintech Institute at GIFT-City Project were Joint Secretary of the Ministry of Finance’s Department of Economic Affairs Ms. Juhi Mukherjee and Officer-in-Charge of ADB’s India Resident Mission Mr. Rajesh Vasudevan. After signing the

loan agreement, Ms. Mukherjee said that the project's focus on market-driven fintech skills programs, creating an enabling environment for private sector investment and enhancing collaboration between industry, skills development institutes, and development partners will promote holistic growth of the fintech ecosystem in India.

**<><>PALLAVI/1804 HRS**

**SB SSP-I 14.03.2024**

**NHAI - DWARKA EXPRESSWAY**

National Highways Authority of India (NHAI) has prohibited non-motorised, two and three-wheeler vehicles from using the Dwarka Expressway. Prime Minister Modi had inaugurated the Dwarka Expressway recently, connecting Delhi and Haryana. Transport and Highways Ministry said that the measure has been taken as the movement of high-speed vehicles may pose a risk to the safety of slow-moving vehicles. The Ministry added that the prohibited vehicles can use the service lane provided on either side of the expressway. The NHAI has taken several supplementary measures to streamline traffic and ensure commuter safety. Marshals have been deployed to guide and provide directions at major junctions and entry and exit points. Additional road signages have been put up by the Highway Authority as well for the convenience of the commuters. The Ministry said that CCTV Cameras have also been deployed on the corridor to check traffic violations and enhance road safety. Dedicated expressway patrol vehicles, and ambulances have been deployed on the corridor to provide a robust Incident Management System. The NHAI has urged commuters to drive responsibly, avoid wrong-side driving, follow lane discipline and drive within speed limits to ensure safety on the high-speed corridor.

**<><>ADARSH/1734 HRS**

**SB: JAIRAJ SSP-I 14.03.2024**

**PRADHAN-SKILL TRAINING INTITIATIVES**

To bolster India's skill ecosystem, the Ministry of Skill Development and Entrepreneurship unveiled a series of strategic initiatives today in New Delhi. At the heart of the announcement was the exchange of 19 Memorandums of Understanding (MOUs) with various institutes including the Department of Food and Public Distribution, the Labour Department,

IIT Mandi and the Indian Institute of Gems and Jewellery. On this occasion, four cutting-edge courses tailored to meet the demands of the digital age were also launched. Highlighting the importance of embracing disruptive technologies, Minister of Skill Development and Entrepreneurship Dharmendra Pradhan emphasized the role of skill development in navigating the rapidly evolving global landscape. He commended Prime Minister Modi's vision and underscored the significance of initiatives like the Skill Training of Fair Price Shop Operators in empowering individuals and communities. Mr. Pradhan underscored the pivotal role of digital infrastructure in propelling India's growth trajectory. He also cited the government's efforts in providing free ration to a significant portion of the population. The Minister emphasized the need for continuous skill enhancement through reskilling and upskilling, stressing the importance of citizen participation in driving this transformative agenda forward.

><>ARPITA/1756 HRS

**SHUKLA FSP-I 14.03.2024**

**BHUTAM PM - INDIA**

Prime Minister of Bhutan Dasho Tshering Tobgay will be on a five day visit to India from today. This is his first overseas visit after assuming office in January this year. External Affairs Ministry said, during the visit, Prime Minister of Bhutan will call on the President Droupadi Murmu and hold bilateral talks with the Prime Minister Narendra Modi. Prime Minister Tshering Tobgay will also visit Mumbai. The Minister of Foreign Affairs and External Trade, Minister of Energy and Natural Resources, Minister for Industry, Commerce and Employment and senior officials from the Government of Bhutan will accompany the Prime Minister Dasho Tshering Tobgay. The Ministry said, India and Bhutan enjoy exemplary ties of friendship and cooperation, based on trust, goodwill and mutual understanding at all levels. The visit of the Prime Minister of Bhutan will provide an opportunity to the two sides to review the progress in our unique partnership and to discuss ways and means to expand the enduring ties of friendship and cooperation between India and Bhutan.

CB/DIPENDRA/0712